
DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 26-03-2026

## సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – డీసీపీ బి. రామ్ రెడ్డి.
- రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన- రామగుండం పోలీస్ శాఖ.



5




# సింగరేణిలో సెక్యూరిటీ సెగ!!

## ఒకటే సంస్థ.. రెండు నీతులు

- కొలువుల్లో ప్రైవేట్ గోల్‌మాల్
- బుట్టదాఖలైన సర్క్యులర్
- సర్క్యులర్ ను తుంగలో తొక్కుతున్న సంబంధిత అధికారులు
- సర్క్యులర్ పై చర్యలు కరువు
- కార్మికుల బిడ్డలకు అన్యాయం
- నిప్పులు చెరుగుతున్న రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు
- పోరుబాటతో చుట్టు ముట్టుతున్న కార్మిక సంఘాలు

5

సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ల నియామక ప్రక్రియ ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా స్థానిక భూనిర్వాసితులు, కార్మిక కుటుంబాల హక్కులను కాలరాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థ అభివృద్ధి కోసం భూములిచ్చిన నిర్వాసితులకు, రక్తం ధారపోసిన రిటైర్డ్ ఉద్యోగుల బిడ్డలకు, స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని 20 సెప్టెంబర్ 2025న స్పష్టమైన సర్క్యులర్ జారీ అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉండటం గమనార్హం.

పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):



5

## ఇందిరమ్మ రాజ్యం!!

- రామగుండంలో 3500 మందికి ఇళ్ల మంజూరు
- రూ. 5 లక్షల ఆర్థిక సాయం
- పేదల సొంతింటి కల సాకారం
- అసెంబ్లీలో గర్జించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం నియోజకవర్గంలో నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇప్పటికే 3500 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో గంభీరంగా ప్రకటించారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నియోజకవర్గంలో 400 మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేశామని, వీరు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.
- అసెంబ్లీలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

4

## అత్తాపూర్ లో నకిలీ ఐస్ క్రీమ్ తయారీ గుట్టురట్టు

### ఇద్దరు అరెస్ట్

8



## మేడారం రోడ్లుమున్నాళ్లము చ్చటేనా..?

- జాతర ముగిసి ఏడాదికాలె అప్పడే పగుళ్లా..
- నాణ్యతాలెని పనులు చేసిన కాంట్రాక్టర్....
- అధికారులు పట్టింపు లేకుండా
- పనులను వదిలేసె..
- లక్షలాదిరూపాయలు వెచ్చించి చినా పనులు గట్లుండె..

7



# మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ప్రజా ప్రతినిధులు...

- **రెండు మంచినీటి బోర్లను ప్రారంభించిన సర్పంచ్ & ఉప సర్పంచులు..**

**మణుగూరు.మార్చి 25(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధి లోని,1వ వార్డు వాగు మల్లారంలో నూతనంగా ఏర్పాటుచేసిన రెండు మంచినీటి బోర్లను బుధవారం నాడు ప్రారంభించిన సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు,ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే వేసవికాలంలో వాగుమల్లారం ప్రాంతంలో నీటి ఎద్దడిని ముందుగానే ఊహించి రెండు నూతన బోర్లను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించడం జరిగిందని,దానివల్ల ఈ ప్రాంతంలో శాశ్వతంగా నీటి సమస్యకు పరిష్కారం లభించిందని అన్నారు. అలాగే సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోలపిన్ని మానస,మంగతాయారు, మాజీ వార్డు సభ్యురాలు గద్దల ఆదిలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు AM చారీ,ఎస్ గణేష్ రెడ్డి, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ,భాగం రవి, బుర్ర సదానందం,ఎస్కే ఇస్మాయిల్ పాషా, జూకంటి వెంకటాచారి, మేకల లింగయ్య, మరియు అశోక్ నగర్ స్నేహ యూత్ సభ్యులు కుంటా రవి, భోగా వెంకట్, సాంబ, నిఖిల్ చారి,పోలోజు లోకేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ మరియు స్థానిక ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# శ్రీనగర్ విద్యార్థుల ప్రభంజనం

- **ఉపాధ్యాయులకు ఫలితం**
- **ఉపాధ్యాయులను సత్కరించిన సర్పంచ్**

**ములుగు, మార్చి 25, డీ డీ 9 వార్త :**

శ్రీనగర్ గ్రామంలో ఇటీవల విడుదలైన టీజీ సెట్ పరీక్షలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ మరియు గ్రామస్తులు స్వీట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయులకు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేష్ మాట్లాడుతూ గ్రామస్తులు అలాగే మిగతా విద్యార్థి విద్యార్థులను కూడా మంచి విద్య అందించి భవిష్యత్తులో వారు పెద్ద పెద్ద చదువులు చదవాలని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో దొంతురాల రవీందర్, బైకాని మహేందర్ యాదవ్, ఎర్రం కృష్ణ రెడ్డి, బిలవత్ రమేష్, నక్క శంకర్, నక్క సునీల్, తోగారు శివ, భూక్యా చందు, తదితరులు పాల్గొన్నారు.



# మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతీరమేష్

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో ఆనారోగ్యం కారణంగా మృతి చెందిన ఇల్లందుల ఆగమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించిన వంశావతి రమేష్ ఈ సందర్భంగా సర్పంచ్n ,,Z బొమ్మకంటి వంశవతిరమేష్ మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చినా నా వంతు సహాయం చేస్తానని హామీ ఇస్తూ మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ కొండ తిరుపతి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ , మండల ఎస్టీసెల్ అధ్యక్షులు మరియు రామప్ప ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ మూడు విరేష్ , మరియు సీనియర్ నాయకులు కాసాని శ్రీహరి గాజవేని ధనుంజయ్ గాజవేని రమేష్ యూత్ నాయకులు గాజర్ల చరణ్ గార్లు పాల్గొన్నారు.






# గురుకులాలకు ఎంపికైన అమరావతి విద్యాలయం విద్యార్థులు

**డి డి 9 వార్త, ములుగు :**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టిజిసెట్ ఫలితాలు బుధవారం విడుదల కాగా అమరావతి విద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరు కాగా 40 మందికి సీట్లు వచ్చాయి. దీంతో ప్రతి సంవత్సరం సాధిస్తున్న విధంగానే 100% ఫలితాలను సాధించిన అమరావతి విద్యాలయం విద్యార్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ఎవరికి సాధ్యం కాని విధంగా అద్భుత ఫలితాలను సాధిస్తోంది. గత 30 సంవత్సరాల నుంచి లక్ష్మీదేవిపేట, చుట్టుప్రక్కల గ్రామాల పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిని మించి చక్కటి విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం



రికార్డు స్థాయిలో గురుకుల సీట్లు సాధిస్తుండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అమరావతి విద్యాలయంలో విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ హోదాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్థిరపడ్డారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వీరగాని రాజయ్య తెలిపారు.




# 27న మణుగూరులో "సేవ్ సింగరేణి" పోరు జాత కార్యక్రమన్ని జయప్రదం చెయ్యండి..

- **సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై రాంగోపాల్.**

**మణుగూరు.మార్చి 25(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు సింగరేణి భవిష్యత్తుకై కార్మికుల భద్రతకై మార్చి 27న ఉదయం 6గంటలకు "పోరుజాత" మణుగూరుకు రానున్న సందర్భంగా మార్చి 27న ఉదయం 7గంటలకు AITUC ఆధ్వర్యంలో అన్ని మైన్లపై మరియు డిపార్ట్మెంటుల్లో గేట్ మీటింగ్ జరుగుతుందని ఎర్ర చొక్కాలతో, ఎర్ర జెండాలతో మణుగూరులో మార్చి 27న ఉదయం 9:00లకు జీఎం కార్యాలయం నుండి భారీ ప్రదర్శనగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి మణుగూరు బ్రాంచి కార్యదర్శి వై రాంగోపాల్ తెలిపారు.కావున సీపీఐ జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణ కార్యదర్శులు, మండల పట్టణ కార్యవర్గ సభ్యులు, శాఖ కార్యదర్శులు, కార్మికులు,పార్టీ , ప్రజాసంఘాల బాధ్యులు అందరూ ఉదయం 9.30 కి మణుగూరు సింగరేణి G M కార్యాలయం కు చేరుకొని ర్యాలీ లో పాల్గొని విజయ వంతం చేయగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా.. కొత్త ప్రాజెక్టుల సాధన,డిపెండెంట్ ఉద్యోగల కొరకు,కార్మికుల సొంత ఇంటి పథకం కోసం,పెర్క్స్ పై ట్యాక్స్ చెల్లింపులు,మైనింగ్, ట్రేడ్స్ మెన్ సమస్యల పరిష్కారానికి,కాంట్రాక్టు కార్మికుల హై పవర్ వేతనాల కోసం,22జి ఓ అమలుకోసం, PK OC2 డిప్ సింగరేణికే కేటాయించాలని,సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం, సింగరేణిని రక్షంచుకోవడం కోసం జరిగే.. సేవ్ సింగరేణి పోరు జాత" శ్రీరాంపూర్ నుండీ AITUCఆధ్వర్యంలో మార్చి 18న ప్రారంభమైన జాత గోలేటి మాదారం, బెల్లంపల్లి మందమర్రి, రామకృష్ణపూర్,గోదావరిఖని భూపాలపల్లి మీదుగా మార్చి 27న మణుగూరుకి వస్తున్న సందర్భంగా జాతాకి పెద్ద ఎత్తున స్వాగతం పలికి పోరాటానికి సిద్ధం అవుదామని, కార్మికులు, మహిళా కార్మికమణులు, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నట్టు ఆయన తెలిపారు.



# సలాడ్స్ తో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

- **-బాలుర పాఠశాలలో సలాడ్స్ తయారీ**

**మహాదేవపూర్, మార్చి 25 ( డిడి 9 వార్త )**

జాతీయ పర్యావరణ విద్య లో భాగంగా బుధవారం నాడు మండల కేంద్రంలో ని బాలుర పాఠశాల లో సలాడ్ మేకింగ్ మిల్లెట్ ఫుడ్స్ వర్క్ షాప్ నిర్వహించారు . ఇందులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మహాదేవపూర్ ఎన్ జీ సీ ఇంచార్జి ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి లు విద్యార్థులకు గ్రీన్ సలాడ్స్, ఫ్రూట్ సలాడ్స్, చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించారు. పచ్చి కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని, పండ్లు తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా తయారు అవుతుందని, మిల్లెట్స్ లో విపరీతంగా విటమిన్స్ ఉంటాయని విద్యార్థులందరు కనీసం రోజుకు ఒక పూట ఆహారం తీసుకుంటే పర్యావరణానికి మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ నేతృత్వంలో జరిగింది. ఈ వర్క్ షాప్ లో రాజయ్య, పీ డి రమేష్, లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య,షాజహా బేగం, కవిత,కిరణ్ కుమార్, కోటేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్ల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

**మహాదేవపూర్ మార్చి 25 ( డిడి 9వార్త )**


మహాదేవపూర్ మండల మద్దులపల్లి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి బుధవారం నాడు సర్పంచ్ సరిత భూమి పూజ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సతీష్, ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు సంతోష్, తేజస్విని, శ్రావణి, దేవిక, మనక్క, గ్రామ కార్యదర్శి స్వాతి, అంగన్వాడీ టీచర్లు సుచరిత, శ్రీకళ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ భవనం నిర్మాణ పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని పిల్లలు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందించేలా భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.



## మెగా మెడికల్ క్యాంప్ అభినందనీయం

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి మార్చి 25( డిడి 9 వార్త )**







భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో బుధవారం నాడు నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించామని భవిష్యత్తులో కూడా ఇలాంటి మెడికల్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ (హైదరాబాద్), ఏకశిల హాస్పిటల్ (హనుమకొండ), సిగ్మా హాస్పిటల్, కూరపాటి హాస్పిటల్స్, శరత్ లేజర్ ఐ కేర్ (హనుమకొండ), భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చెందిన నిపుణులైన వైద్యులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీరోగాలు, కంటి, చర్మ, చెవిముక్కుగొంతు, ఎముకలు, కీళ్ల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. అదనంగా రక్త పరీక్షలు, టుడి ఎకో, ఇ సి జీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ శ్రీదేవి, డీఎస్పీ సూర్యనారాయణ, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- **వదంతులను నమ్మవద్దు**
- **ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,**

**భూపాలపల్లి మార్చి 25 ( డిడి 9వార్త )**



జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకోవడం వల్ల అనవసర రద్దీ, అంతరాయం ఏర్పడుతున్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా కూడా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చేపడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.

- **డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది.**
- **ట్రాక్టర్లు ఉన్నవారికి బిల్లుల చెల్లింపులో మినహాయింపు ఇవ్వాలి.**
- **అసెంబ్లీలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మార్చి 26:**

ఉపాధి కోసం ట్రాక్టర్లు వినియోగిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించేందుకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం రోజున తెలంగాణ అసెంబ్లీలో ఆయన ఇందిరమ్మ ఇండ్ల అంశంపై ప్రసంగించారు. గతంలో 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి 10 సంవత్సరాల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి విడతగా ఐదు లక్షల ఇళ్లను మంజూరి చేసిందన్నారు. ఇందులో నాలుగున్నర లక్షల ఇండ్లలో 25 శాతం పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు. అయితే బేస్మెంట్ పూర్తి చేసుకున్న కొంతమంది లబ్ధిదారులకు సాంకేతిక ఇబ్బందుల వల్ల బిల్లులు చెల్లింపులో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఎల్ 3 కేటగిరిలో లబ్ధిదారులకు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు కేవలం సిమెంటు డ్రా చేసుకున్న వారికి, ఉపాధి కోసం ట్రాక్టర్లు వాడుతున్న వారికి బిల్లులు రావడం లేదన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వీరికి ఆయా నిబంధనలను సవరించి బిల్లులు చెల్లించే విధంగా మినహాయింపు కల్పించాలని ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## దేవాదాయ అటవీ అభివృద్ధిపై మంత్రితో చర్చించిన యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 25(డిడి 9 వార్త)**



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా కీలక అడుగు పడింది పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు దేవాదాయ పర్యావరణ & అటవీ శాఖ మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పాలకుర్తి మండలం శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి సంబంధించిన పలు పనుల ప్రతిపాదనలను మంత్రికి వివరించారు ఆలయానికి వచ్చే భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన ఎమ్మెల్యే గారు ముఖ్యంగా కాలినడక మార్గం మెట్లు పాత్‌వే కళ్యాణ మండపం నిర్మాణం అఖండ జ్యోతి 200 కిలోలీటర్ల సంప్ వంటి మౌలిక వసతుల అవసరాన్ని ప్రస్తావించారు ఈ పనుల కోసం మొత్తం రూ.4.65 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ అధికారిక లేఖను మంత్రి గారికి అందజేశారు ఆలయ అభివృద్ధి జరిగితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రాంతీయంగా ఆధ్యాత్మిక పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు వినతిని స్వీకరించిన మంత్రి కొండా సురేఖ సమస్యను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం

## బ్యాంకింగ్ సేవలు ప్రజలకు చేరువ

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి మార్చి 25 ( డిడి 9 వార్త )**

బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం నాడు మంజూరు నగర్‌లో ఎస్బీఐ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలి.

- **రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత – డీసీపీ బి. రామ్ రెడ్డి.**
- **రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించిన- రామగుండం పోలీస్ శాఖ.**

**డిడి9వార్త / రామగుండం మార్చి 26:**

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలో రైల్వే స్టేషన్ వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం రామగుండం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం డిసిపి బి రామ్ రెడ్డి మాట్లాడుతూ రామగుండం రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనపెంపొందించేందుకు నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” మూడో దశ కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ ఆధ్వర్యంలో రామగుండం రైల్వే స్టేషన్ వద్ద ఈరోజు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి డీసీపీ పెద్దపల్లి బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ , రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై ఆటో డ్రైవర్లను ఉద్దేశించిప్రసంగించారు. ఆలాగే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అధిక ప్రయాణికులను ఎక్కించకూడదని, వేగ పరిమితుల ను పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు హెల్మెట్ ఫోర్ వీల్స్ నడిపినప్పుడు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించి, సురక్షిత డ్రైవింగ్అలవాట్లుఅలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ ,రామగుండం ఎస్సై సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేగం ప్రాణాంతకం.. నిబంధనలే కవచం!!

- **రైల్వే స్టేషన్ వేదికగా రోడ్డు భద్రతా పాఠాలు**
- **ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యం వద్దు...అధిక లోడింగ్పై సీరియస్**
- **ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం - ప్రాణాలను కాపాడుకుందాం**
- **మందు కొట్టి బండి తీస్తే.. కటకటాల వెనక్కి పంపడం ఖాయం**
- **పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):**



ప్రతి ఒక్కరూ సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవరచుకోవాలని, రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల పని మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి. ఈ మేరకు బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగా రామగుండం రైల్వే స్టేషన్ వద్ద భారీ ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....... ఆటో డ్రైవర్లు తమ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, అతి వేగం ప్రాణాంతకమని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్లు వాడటం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేవారు సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారులకు గౌరవం ఇవ్వడం నాగరిక సమాజ లక్షణమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సై సంధ్యారాణి తదితరులు పాల్గొని డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలను వివరించిన అధికారులు, ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజల ప్రాణాలను రక్షించడమే ఈ “అరైవ్ అలైవ్” కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, దీనిని విజయవంతం చేయాలని డీసీపీ కోరారు.

# ఇందిరమ్మ రాజ్యం!!



- **రామగుండంలో 3500 మందికి ఇళ్ల మంజూరు**
- **రూ. 5 లక్షల ఆర్థిక సాయం**
- **పేదల సొంతింటి కల సాకారం**
- **అసెంబ్లీలో గర్జించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):**


రామగుండం నియోజకవర్గంలో నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఇప్పటికే 3500 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో గంభీరంగా ప్రకటించారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా నియోజకవర్గంలో 400 మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేశామని, వీరు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజా ధనాన్ని వృథా చేసిందని, ఆ నిర్మాణాలను నిరుపయోగంగా వదిలేసి పేదలకు అన్యాయం చేసిందని ఆయన ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ, రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రామగుండం నియోజకవర్గంలో 53 మంది ట్రాన్స్‌జెండర్లకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం గర్వకారణమని, వారికి ఇప్పటికే వివిధ విభాగాల్లో ఉపాధి కల్పించి అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సింగరేణి, జెన్కో భూముల్లో నివసిస్తున్న సుమారు 18,000 మందికి పట్టాలు ఇచ్చామని గుర్తు చేస్తూ, మిగిలిపోయిన మరో 7 వేల మందికి కూడా త్వరలోనే పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి మరో 11 వేల మంది నిరుపేదలను గుర్తించామని, వారికి ఖాళీ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి సకల వసతులతో కూడిన ఇందిరమ్మ కాలనీని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని, ప్రజా సంక్షేమమే తమ అంతిమ లక్ష్యమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసెంబ్లీ వేదికగా పునరుద్ఘాటించారు. ఈ చర్యల ద్వారా రామగుండం నియోజకవర్గంలో గూడు లేని పేదవాడు ఉండకూడదన్నదే తమ సంకల్పమని, ఇందుకోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తామని ఆయన తెలిపారు.

# సింగరేణిలో సెక్యూరిటీ సెగ!!

- **ఒకటే సంస్థ.. రెండు నీతులు**
- **కొలువుల్లో ప్రైవేట్ గోల్‌మాల్**
- **బుట్టదాఖలైన సర్క్యులర్ సర్క్యులర్ ను తుంగలో తొక్కుతున్న సంబంధిత అధికారులు**
- **సర్క్యులర్ పై చర్యలు కరువు**
- **కార్మికుల బిడ్డలకు అన్యాయం**
- **నిప్పులు చెరుగుతున్న రిటైర్డ్ ఉద్యోగ సంఘాలు**
- **పోరుబాటతో చుట్టు ముట్టుతున్న కార్మిక సంఘాలు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):**

సింగరేణి సంస్థలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ల నియామక ప్రక్రియ ప్రస్తుతం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా స్థానిక భూనిర్వాసితులు, కార్మిక కుటుంబాల హక్కులను కాలరాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంస్థ అభివృద్ధి కోసం భూములిచ్చిన నిర్వాసితులకు, రక్తం ధారపోసిన రిటైర్డ్ ఉద్యోగుల బిడ్డలకు, స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని 20 సెప్టెంబర్ 2025న స్పష్టమైన సర్క్యులర్ జారీ అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉండటం గమనార్హం. పర్మినెంట్ కార్మికులకు ఒక న్యాయం, కాంట్రాక్టు కార్మికులకు మరో న్యాయం అన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది స్వార్థపూరిత అధికారులు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలతో చేతులు కలిపి, నిబంధనలను తుంగలో తొక్కుతూ తమకు నచ్చిన వారికి కట్టబెడుతున్నారని, దీనివల్ల అర్హులైన స్థానిక అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టెండర్ ప్రక్రియలో పారదర్శకత లోపించడం, ఎంపిక విధానాన్ని బహిర్గతం చేయకపోవడం వంటి చర్యలు అధికారుల అవినీతికి అద్దం పడుతున్నాయని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. ఈ ప్రాంతంలోని బొగ్గు గనుల వల్ల వారు కాలుష్యాన్ని భరిస్తున్నాం అని, ఉపాధి అవకాశాలు మాత్రం బయటి వ్యక్తులకు దక్కుతున్నాయని స్థానిక యువత నినదిస్తోంది. యాజమాన్యం తక్షణమే స్పందించి సర్క్యులర్ ప్రకారం నియామకాలు చేపట్టకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని, న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. పారదర్శకత లేని ఈ నియామక ప్రక్రియపై సింగరేణి ఉన్నతాధికారులు లోతైన విచారణ జరిపి, స్థానికులకు, భూనిర్వాసితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## వావిలాల దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి మార్చి 25(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రంలోని వావిలాల గ్రామంలో ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ పండుగలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పండుగ వాతావరణంలో గ్రామం మొత్తం ఉత్సాహభరితంగా మారగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి పడి పంటలు సల్లగా చూడు తల్లి అని కోరిన మాజీ మంత్రి వారి వెంట జిల్లా మండల గ్రామ ముఖ్యనాయకులు, సోషల్ మీడియా నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుతో భారీ ఆస్తి నష్టం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పాలకుర్తి మార్చి 25(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని నర్సింగపురం తండా గ్రామపంచాయతీ శివారులోని మొర్సుగడ్డ తండాకు చెందిన కేతావత్ యాకుబ్ ఇంటిపై ఈనెల 19వ తేదీన సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడి ఇంట్లో మంటలు వ్యాపించి ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది దానితో ఆ కుటుంబం రోడ్డు మీద పడిన విషయం తెలుసుకుని ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఇలాంటి ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు వారి వెంట జిల్లా మండల గ్రామ ముఖ్య నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు



## మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ ఏర్పాట్లు

**గోవిందరావుపేట, మార్చి 25 ( డి డి 9 వార్త ):**

ఈనెల 27,వ తేదీ శుక్రవారం జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాలు భక్తి వాతావరణంలో ముస్తాబవుతున్నాయి. గ్రామ గ్రామాల్లోని రామాలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించబడి కళకళలాడుతున్నాయి. అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణ మహోత్సవాన్ని దర్శించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో ఆలయ కమిటీలు తాగునీరు, ప్రసాదం, కూర్చునే సౌకర్యాలు కల్పిస్తున్నాయి. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు దాతలు ముందుకు వచ్చారు. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పురస్కరించుకుని మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని ఆలయ పూజారులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



# రామగుండం బడ్జెట్ ధమాకా!!

- **అభివృద్ధి పనులకు రూ. 248 కోట్ల వరాల జల్లు**
- **నగర వికాసానికి ఆర్థిక ఊతం**
- **ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఆదాయ, వ్యయాల అంచనా**
- **సాధారణ నిధుల నుంచి డిపాజిట్ల వరకు.. ప్రతి రూపాయి నగర ప్రగతికే**
- **మార్చి 2027 నాటికి మిగులు బడ్జెట్ దిశగా పక్కా ప్లానింగ్**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):**

రామగుండం నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన భారీ బడ్జెట్‌ను మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షతన ప్రవేశపెట్టగా, మెజారిటీ సభ్యుల మద్దతుతో దీనికి ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఈ బడ్జెట్ అంచనాలను పరిశీలిస్తే, 202627 సంవత్సరానికి గానూ మొత్తం ఆదాయం, వ్యయాలను సమానంగా రూ. 24,866.51 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నుండి రూ. 16,941.16 లక్షల భారీ నిధులు రానున్నట్లు అంచనా వేయగా, సాధారణ నిధుల ద్వారా రూ. 4,546.60 లక్షలు, డిపాజిట్లు, అడ్వాన్స్‌ల రూపంలో రూ. 570.00 లక్షల ఆదాయం సమకూరనుంది. గత ఏడాది నిల్వ ఉన్న రూ. 2,808.75 లక్షలతో కలిపి నగర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు. వ్యయాల పరంగా కూడా అంతే మొత్తాన్ని కేటాయిస్తూ, ముఖ్యంగా పదిహేనవ ఆర్థిక సంఘం నిధులను మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి పనులకు వెచ్చించనున్నట్లు మేయర్ సభలో వివరించారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలపై జరిగిన చర్చలో మెజారిటీ కార్పొరేటర్లు సానుకూలంగా స్పందించి ఆమోదం తెలపడంతో, నగరపాలక సంస్థ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. 202526 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభ నిల్వ రూ. 2,808.75 లక్షలు ఉండగా, సాధారణ నిధుల ఆదాయం రూ. 3,866.90 లక్షలతో కలిపి మొత్తం రూ. 6,675.65 లక్షల బడ్జెట్ నిర్వహించబడింది. రాబోయే 2026 27 సంవత్సరంలో ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని రామగుండం నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని మేయర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నగర ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బడ్జెట్ పారదర్శకంగా ఉందని, విద్య, వైద్యం, పారిశుధ్యానికి పెద్దపీట వేస్తామని సభ్యులు అభిప్రాయపడ్డారు. చివరగా మార్చి 31, 2027 నాటికి కూడా రూ. 2,808.75 లక్షల నిల్వ ఉంటుందని అంచనా వేస్తూ, మొత్తంగా రూ. 248.66 కోట్ల బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ అధికారిక ముద్ర వేసింది.



# సింగరేణి ఆర్జీ3 ఏఎల్‌పీ గనిలో అవినీతి ఆరోపణలు

- **కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **కార్మికులకు అన్యాయం, వేతనాల్లో అక్రమాలు**
- **విచారణ జరిపించకపోతే ఆందోళనలు: మొలుమూరి శ్రీనివాస్**



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 25 (డిడి9 వార్త):**

సింగరేణి సంస్థలోని ఆర్‌జీ3 ఏఎల్‌పీ గనిలో జెమ్‌కో, జెఎంఎస్ సింగ్ & సన్స్, వెన్సర్ కంపెనీలు నిర్వహిస్తున్న పనుల్లో తీవ్ర అవినీతి జరుగుతోందని బీజేపీ జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ పనుల్లో చిన్న కాంట్రాక్టర్లకు ఒక విధంగా, పెద్ద కాంట్రాక్టర్లకు మరో విధంగా న్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కాంట్రాక్ట్ కార్మికులను దోపిడీ చేస్తూ సరైన వేతనాలు చెల్లించకపోవడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన అధికారులు మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. సింగరేణి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఖండనీయమని, కార్మికుల శ్రమను దోచుకునే కాంట్రాక్టర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పనులు ఎప్పుడు అవార్డు అయ్యాయి, ఎప్పుడు పూర్తి చేయాల్సి ఉందో స్పష్టత లేకపోవడం, ఆలస్యాలపై సింగరేణి నిబంధనల ప్రకారం ఫైన్లు విధించడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై కేంద్ర మరియు రాష్ట్ర లేబర్ కమిషనర్లకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

**సంబంధిత కంపెనీలపై వెంటనే విజిలెన్స్ విచారణ ప్రారంభించాలి**

కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలు అమలు చేయాలి నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో చేర్చాలిపనుల ఆలస్యంపై సింగరేణి నిబంధనల ప్రకారం ఫైన్లు విధించాలిబాధ్యులైన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి కాంట్రాక్ట్ కార్మికులకు ఎన్‌ఓసీ నిబంధన ఎత్తివేయాలి డిమాండ్లు నెరవేర్చకపోతే కార్మికులతో కలిసి పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సెంటెనరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు తీగల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కొత్త కమలాకర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కల్యాణానికి ముస్తాబు

**కన్నాయిగూడెం/మార్చి 25 (డిడి 9వార్త)**

శ్రీ సీతారాముల కళ్యాణం దగ్గర పడడంతో గ్రామంలోని యువకులు పెద్దలు పాల్గొని కళ్యాణ మండపం ముస్తాబు చేయడం మొదలుపెట్టారు. ప్రతి సంవత్సరం గూర్రెవుల గ్రామం చుట్టుపక్కల ఉన్నపల్లెలనుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. కళ్యాణ మండపంలో శ్రీసీతారాముల ఆధీనంలో చుట్టుపక్కల పల్లెల నుంచి వచ్చి కళ్యాణాలు జరిపించుకుంటారు. ఇక్కడ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. గ్రామంలోని పెద్దలు బాధ్యతగా తలఓ బాధ్యతలు తీసుకొని విధులు నిర్వహించడం జరుగుతుంది గూర్రెవుల రామాలయ చైర్మన్ తడకల మధుకర్ ఆధ్వర్యంలో .26 నాడు పాలపొరక . ఎదుర్కో లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.27నాడు 12:10 నిమిషాలకు సీతారాముల కళ్యాణం జరుగుతుంది.ఇక్కడకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సౌకర్యం మొక్కులు చెల్లించడానికి క్యూలైన్ పద్ధతి నిర్వహించటం జరుగుతుంది. ఎలాంటి ఇబ్బందులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని రామాలయం కమిటీ చైర్మన్ మధుకర్ అన్నారు.



# మేడారం రోడ్లుమున్నాళ్లము చ్చటేనా..?

- జాతర ముగిసి ఏడాదికాలె అప్పడే పగుళ్లా...
- నాణ్యతాలెని పనులుచేసిన కాంట్రాక్టర్...
- అధికారులు పట్టింపులేకుండా పనులను వదిలేసె...
- లక్షలాదిరూపాయలు వెచ్చిం చినా పనులు గట్లుండె...

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 25**



మేడారం మహజాతరకు వచ్చె భక్తులకోసం చేపట్టిన అభివృద్ధి పనులు తు తు మంత్రంగా చేసిచేతులు దులుపుకుంటున్నారు జాతరసందర్బంగా చేసిన సి సి రోడ్లన్ని కుప్పకూలి పోతున్నాయి మేడారం లోని బస్టాండు ఏరియలొ నిర్మించిన రోడ్డు జాతర అనంతరం పగుళ్లు తేలింది నాణ్యతాలేకుండా చేయడమె ఇందుకు కారణమని తెలుస్తుంది, జాతరసమయంలొ హడా ఉడిగా చేసివదిలేశారు ఇదేమిటని అడిగేపరిస్తిథులు వేకుండా పోయాయి జాతర అనంతరం ఆరోడ్డంతా పగిలినెర్రెలు పాసింది జాతర అనంతరం వచ్చెభక్తులకు ఇబ్బందికరంగా మారింది ఈరోడ్డుపనులె ఈవిధంగా ఉన్నాయుంటె మిగతా పనులు ఇంకేవిధంగా ఉన్నాయె తెలుస్తుందనె ఆరోపనలు వస్తున్నాయి లక్షలాదిరూపాయలతొ చేపట్టిన రోడ్లపనులు నాసిరకంగా చేసినిధులను దుర్వినియెగం చేయడమె అవుతుందనె విమర్సలు వస్తున్నారు సంబందిత శాఖ ఉన్నతాధికారులు నిర్లక్షంగా ఉన్నారంటె మామూళ్లమత్తులొ అధికారులు కాంట్రాక్టర్లతొ కుమ్మక్కై పనులను నాణ్యతలెకుండా చేస్తెచూడక పోవడం ఏమాత్రం బాద్యతలేకపోవడమె అంటున్నారు,

## గిరిజన నాయకుల అరెస్టులు ఖండిస్తున్నాం.


- **పోరిక గోవింద్ నాయక్**

**గోవిందరావుపేట, మార్చి 25( డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన నాయకులపై జరిగిన ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలం లోని రాంనగర్ గ్రామంలో మీడియాతో గోవింద్ నాయక్, మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు. గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం వివిధ జిల్లాల్లో గిరిజన, లంబాడా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నిరసన హక్కు, వాక్ స్వాతంత్ర్య హక్కులను హరించ కూడదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై శ్రీ సంత సేవాలాల్ మహారాజ్, టాను నాయక్ విగ్రహాలను ప్రతిష్టించాలని, గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల ఓట్లతో అధికారంలోకి వచ్చిందని, కానీ క్యాబినెట్‌లో ఒక లంబాడి మంత్రిని కూడా నియమించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. లంబాడీల భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని, వారి హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. లంబాడీల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సీతారాం నాయక్, మాలోత్ గాంధీ, రాకేష్, మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## రామనవమి,పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు :ఎస్పీ రోహిత్ రాజు...



**అశ్వరావుపేట:మార్చి25(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి రోహిత్ రాజు అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు. సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు. భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక QR కోడ్ ను, అదే విదంగా ఆన్లైన్ లింకు ( https://ramanavami.4sightai.com/ ) ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.



## వాజేడు లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ శిక్షణ కార్యక్రమం



- **ఎన్నికల సిబ్బందికి అవగాహన – ఖచ్చితమైన ఓటర్ల జాబితాపై దృష్టి**

**వాజేడు, మార్చి 25 (డీడీ9 వార్త):**

వాజేడు మరియు వెంకటాపురం మండలాల్లో నిర్వహించబడనున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నేపథ్యంలో, వాజేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం నుండి వచ్చిన శిక్షణ నిపుణుల ఆధ్వర్యంలో ఎన్నికల సహాయ అధికారులు, బూత్ స్థాయి అధికారులు మరియు పర్యవేక్షకులకు ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి వాజేడు, వెంకటాపురం ప్రాంతాలకు చెందిన ఎన్నికల సిబ్బంది హాజరై, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన విధానాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా శిక్షణ నిపుణులు మాట్లాడుతూ, “మన లక్ష్యం ఓటర్ల సంఖ్య పెంచడం కాదు —— శాతం వంద ఖచ్చితమైన, చట్టబద్ధమైన ఓటర్ల జాబితా తయారు చేయడం” అని తెలిపారు.

**శిక్షణలో ముఖ్యాంశాలు:**

- పొరపాట్లేమీ లేకుండా, నకిలీలేమీ లేకుండా పూర్తిగా చట్టబద్ధమైన ఓటర్ల జాబితా తయారీ
- క్షేత్ర స్థాయి పరిశీలన ద్వారా సమాచారం ఖచ్చితత్వం పెంపు
- దరఖాస్తు పత్రాలను సరైన విధంగా, ఆధారాలతో వినియోగించడం
- కుటుంబ వివరాల సమన్వయంలో తార్కిక పరిశీలన
- అక్రమ తొలగింపులను నివారించేందుకు బహుస్థాయి పరిశీలన విధానం
- రాజకీయ నిష్పాక్షికత మరియు వ్యక్తిగత సమాచార రక్షణ పాటించడం

చివరగా తహసీల్దార్ మాట్లాడుతూ,ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అందరూ బాధ్యతతో, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. “సరిగ్గా ఉన్న ఓటర్ల జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాది” అని తెలిపారు.



## నియోజకవర్గ సమస్యలపై మంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 25(డిడి 9 వార్త)**

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం మైలారం గ్రామానికి సంబంధించిన ముఖ్య సమస్యలను ఎమ్మెల్యే గారు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు గ్రామ మధ్యలో నుంచి సామర్ల కుంటకు వెళ్లే ఊర కాలువ (డ్రెనేజి) ప్రస్తుతం పూర్తిగా నిరుపయోగంగా మారిందని వివరించారు ఈ కాలువ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు నిల్వ ఉండడం, వ్యవసాయ భూములకు నీటి పారుదలలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు ఈ కాలువకు మరమ్మతులు చేసి పునరుద్ధరించినట్లయితే మైలారం గ్రామంతో పాటు చక్రు తండా, పానిష్ తండా గ్రామాల రైతాంగానికి పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ముఖ్యంగా సుమారు 500 ఎకరాల వ్యవసాయ భూమికి శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారం అవుతుందని స్పష్టం చేశారు ఎమ్మెల్యే వినతిని శ్రద్ధగా విన్న మంత్రి సీతక్క సమస్యపై సానుకూలంగా స్పందించారు సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుని కాలువ మరమ్మతుల పనులు చేపట్టేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ సమావేశం ద్వారా స్థానిక రైతాంగానికి ఉపశమనం కలిగే దిశగా కీలక అడుగు పడినట్లుగా భావిస్తున్నారు



# వాజేడు మండలంలో పాఠశాలల ఆకస్మిక తనిఖీ



- **విద్యార్థుల ప్రతిభపై అధికారుల ప్రశంసలు**

**వాజేడు, మార్చి 25 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని జగన్నాధపురం ఉన్నత ప్రాథమిక పాఠశాల మరియు చెరుకూరు ప్రాథమిక పాఠశాలను ములుగు జిల్లా విద్యాశాఖకు చెందిన అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్యాంసుందర్ రెడ్డి ప్యానల్ టీం సభ్యులు మధు పాఠశాలలను సందర్శించి బోధన విధానాలను పరిశీలించారు. ముఖ్యంగా జగన్నాధపురం పాఠశాలలో అమలవుతున్న ప్రాథమిక విద్యా బలపరిచే కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేయడానికి ఒక్కొక్కరిని బోర్డు వద్దకు పిలిచి తెలుగు సరళ పదాలు, సంయుక్త పదాలు చదివించారు. అలాగే గణితంలో కూడికలు, తీసివేతలు, భాగాకారాలు చేయించారు. విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచడంతో అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను మరింత పెంపొందించేందుకు ఈ నెల 30, 31 తేదీలలో జిల్లాలో సామర్థ్య సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఇదే విధంగా శ్రద్ధతో బోధన కొనసాగించాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రశంసనీయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు ,ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,విద్యా సహాయకులు వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గోవిందరావుపేటలో,శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**గోవిందరావుపేట, మార్చి 25( డిడి 9వార్త )**

మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఈ నెల 26, 27 తేదీలలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవాల్లో భాగంగా 26వ తేదీ (నేడు)గురువారం ఉదయం 9 గంటలకు ఆలయంలో మామిడి తోరణాల కార్యక్రమం నిర్వహించనున్నారు. అనంతరం గోపూజ, హోమ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో జరుగనున్నాయి. ఈ కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, భక్తులు ఉదయం సమయానికి ఆలయానికి చేరుకొని పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు. ఇక 27వ తేదీన శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశముందని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.








# అత్తాపూర్‌లో నకిలీ ఐస్‌క్రీమ్ తయారీ గుట్టురట్టు

- **ఇద్దరు అరెస్ట్**

**రాజేంద్రనగర్ మార్చి 25 డిడి9 వార్త**

అధికారులు ఎన్ని పటిష్ట చర్యలు చేపడుతున్నప్పటికీ ఎక్కడో ఒక చోట కల్తీ ఆహారం తయారీ బయటపడుతూనే ఉంది.ఇలాంటి ఘటనే రాజేంద్రనగర్ లో వెలుగులోకి వచ్చినది.మండలం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఐస్‌క్రీమ్ తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.జై బోలోనాథ్ పేరుతో నడుస్తున్న ఐస్‌క్రీమ్ పార్లర్‌పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ,అత్తాపూర్ పోలీసులతో కలిసి జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రముఖ'బోలోనాథ్'కంపెనీ పేరును నకిలీగా ఉపయోగిస్తూ ఐస్‌క్రీమ్ తయారీ చేస్తున్నట్లు గుర్తించారు.ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు, వివిధ రకాల రంగులు, క్రీములు ఉపయోగించి అపరిశుభ్రమైన వాతావరణంలో ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్నట్లు బయటపడింది.ఈ విషయంపై అసలు బోలోనాథ్ ఐస్‌క్రీమ్ సంస్థ ప్రతినిధులు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.దీంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తయారీ కేంద్రాన్ని సీజ్ చేసి,ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.





# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: పసర ఎస్ఐ తాజుద్దీన్



**గోవిందరావుపేట, మార్చి 25( డి డి 9 వార్త )**

జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు "అరివ్ ఆలీవ్" కార్యక్రమం భాగంగా పసర కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పసర ఎస్ఐ తాజుద్దీన్ నాయకత్వం వహించారు. జాతీయ రహదారిపై నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో యువతకు డ్రగ్స్ వినియోగం, హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్ అవసరం వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. అలాగే రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదకరమని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించి, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పసర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహక సమావేశం



- **ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం.**

**బోనకల్,మార్చి 23,(డీడీ9 వార్త):**

ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29వ తేదీన నియోజకవర్గం అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ బొజ్జ అప్పారావు,బోనకల్ మాజీ వైస్ ఎంపిపి, భాగం రమేష్, రైతు జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు మైనేని రవికుమార్, మండల కార్యదర్శి కొంగర జగన్, బోనకల్ మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు,రావినూతల 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ,నారాయణపురం వైస్ సర్పంచ్ కరివేద కనక రావు,మండల నాయకులు తుళ్లూరి కొండలరావు,బంధం రంగయ్య ,ఏసుపోగు నాగేశ్వరావు,కంచెటి వెంకటేశ్వర్లు, గంగూరి రాఘవ రావు,రావూరి మంగయ్యే, పాటిబండ్ల సుబ్బారావు గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, దుగ్గి భద్రయ్య,,రాచబంటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.



# కాటేదాన్‌లో కల్తీ ఫుడ్ తయారీ గుట్టురట్టు

- **పిల్లల ఆహారంలో విషపు మిశ్రమాలు**

**రాజేంద్రనగర్ మార్చి 25 డిడి 9 వార్త**





రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలోని కాటేదాన్‌లో కల్తీ ఆహార తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.ఇందిర హౌసింగ్ సొసైటీ సమీపంలోని మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీపై విశ్వసనీయత సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించారు.దాడుల్లో భాగంగా అపరిశుభ్ర వాతావరణంలో కుళ్లిపోయిన, పగిలిపోయిన గుడ్లను ఉపయోగిస్తూ హానికర రసాయనాలు కలిపి చిన్న పిల్లలు తినే డోనట్ బన్స్,కేక్స్,తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఈ తయారీ కొనసాగుతున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఆఫ్రిది అన్సారి (సూపర్వైజర్), యాసీన్ (మేనేజర్)ఖత్రేషన్ అనే ముగ్గురిని గుర్తించి వారి పై కేసు నమోదు చేశారు. దాడుల్లో సోడియం బెంజోయేట్,సోర్బిక్ యాసిడ్, కాల్షియం ప్రొపియోనేట్, పొటాషియం సోర్బేట్ వంటి రసాయనాలు,120 కిలోల డాల్డా,330పాడైన గుడ్లు, 150 కిలోల డోనట్ బన్స్, కేక్స్,వివిధ ఫ్లేవర్స్,రంగులు, మిక్సింగ్ యంత్రాలు,ఓవెన్లు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై మైలార్‌దేవపల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 268/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఇలాంటి కల్తీ ఆహార తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో ఎక్కడైనా కల్తీ ఆహారాలు తయారు చేస్తున్నట్టు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనీ అధికారులు కోరారు.







# గ్రామాభివృద్ధికి మరో అడుగు..

## కన్నాయపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**జనగామ మార్చి 25 (డిడి 9 వార్త )బ్యూరో**

గ్రామ అభివృద్ధిలో భాగంగా కన్నాయపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతోరూ.7.5 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టడం జరిగింది. గ్రామ సర్పంచ్ అంజమ్మ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరించిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ జిల్లా కాంగ్రెస్ ఉప అధ్యక్షులు లింగాల జగదీష్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఇ ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు లోని శ్రవణ్ కుమార్ మార్కాపురం లక్ష్మీనారాయణ వార్డు మెంబెర్స్ రాజు,భాస్కర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# వరంగల్‌కు ప్రత్యేక వాతావరణ వ్యవస్థ అవసరం

- **లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య**

**జనగామ , మార్చి 25 (డిడి 9వార్త )బ్యూరో**



వరంగల్ జిల్లాలో వాతావరణ మౌలిక సదుపాయాల లోటుపై ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాలో డాప్లర్ రాడార్ లేకపోవడం వల్ల ఇతర నగరాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్ సమాధానమిస్తూ, ప్రస్తుతం ఐదు వెదర్ స్టేషన్లు ఉన్నప్పటికీ, రాడార్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. దీనిపై స్పందించిన ఎంపీ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన హెచ్చరికల కోసం వరంగల్‌లో ప్రత్యేక వాతావరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు.




# ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌తో మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ సమావేశం

- **స్పందించిన డిసి తక్షణ చర్యలకు హామీ**

**మల్కాజిగిరి, మార్చి 25,(డిడి9 వార్త):**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తుంకుంట ప్రాంతంలో పేరుకుపోయిన చెత్త సమస్యపై మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కీసర జోన్ డిప్యూటీ కమిషనర్ మరియు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌లతో సమావేశమై సమస్య పరిష్కారం కోసం చర్చించారు. ఈ సందర్భంగా నాగేష్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో తుంకుంట ప్రాంతంలోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించేవారని, అయితే ప్రస్తుతం ఆ ప్రక్రియ నిలిచిపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపించి, అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై స్పందించిన జోన్ డిప్యూటీ కమిషనర్, పేరుకుపోయిన చెత్తను త్వరలోనే తొలగించి సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ద్వారకపూరి కాలనీ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి రాజిరెడ్డి, స్థానిక కాలనీ వాసులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# రాహుల్ విజ్ఞాన్ లో కిడ్స్ ఫెస్ట్ వేడుకలు

- **శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ దృశ్య కావ్యంతో ఆకట్టుకున్న చిన్నారులు**
- **వేషధారణతో, నృత్యాలతో అలరించిన చిన్నారులు**

**చర్ల, మార్చి 25 (డిడి 9 వార్త )**

చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయ వ్యవస్థాపకులు డా.డి.ఎన్.కుమార్, డా. ప్రతిభల కుమారుడు స్వర్గీయ రాహుల్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాహుల్ విద్యాలయం ప్రాంగణంలోని కళాభవన్ లో కిడ్స్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సై నర్సిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి(ఎంఈఓ) పరిటాల వెంకట రమణ హాజరయ్యారు. అనంతరం స్వర్గీయ రాహుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడంలో కిడ్స్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని, చదువుతో పాటు కళలు, క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని తెలిపారు. శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని రాహుల్ చిన్నారుల చేత దృశ్య కావ్యంగా ప్రదర్శించారు. ఈ దృశ్య కావ్యాన్ని అద్భుతంగా అభినయించి, అలరించిన చిన్నారులను వారికి వేషధారణ లో సహకరించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను పలువురు ప్రశంసించారు. ఏజెన్సీ ప్రాంతం లో గత 25 సంవత్సరాలుగా విద్యారంగం లో సేవలు అందిస్తున్న డి.ఎన్. కుమార్, డా. ప్రతిభ లకు కార్యక్రమానికి విచ్చేసిన పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు చింతూరి వెంకట్రావు, ఎస్కే.షాజహాన్, గుమ్మడి భారతి, కొసరాజు శిరీష, కొసరాజు హరి చరణ్, పాత్రికేయులు , ఉపాధ్యాయులు ఎం.వి.ఎల్. నరసింహ రావు, గురజాల రామారావు, బోసు బాబు, క్రాంతి కుమార్, ఉస్మాన్, సునీత, శ్రీధర్ బాబు, ఆనంద్, సునీత, రమ , జ్యోతి ,చైతన్య, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు మీసాల మాధురి ,లావణ్య ,మౌనిక, శిరీష, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఇతర పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చేయూత

**వాజేడు,మార్చి 26,(డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలం కోయవీరపురం గ్రామానికి చెందిన దుబ్బ అశోక్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సహాయం అందించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీర్ల కృష్ణబాబు ఆదేశాల మేరకు, ఫౌండేషన్ సభ్యులు మల్లె దుర్గారావు, బట్టి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కుటుంబానికి నిత్యావసర వస్తువులు మరియు నగదు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రూ.4 వేల విలువైన నిత్యావసర సరుకులు, రూ.3 వేల నగదు కుటుంబానికి అందించారు. ఈ సహాయం పట్ల బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశీ, సాయిబాబు, వేణు, రాకేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

